ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

# గూడ అంజయ్య జీవితం - సమగ్ర సాహిత్య పరిచయం

**జి. సరిత**

పరిశోధకులు, ఉస్మానియా విశ్వవిద్యాలయం

Article Received: 15/05/2025 Article Accepted: 23/06/2025

Published Online: 25/06/2025 DOI:10.53414/Sahithyatharangini.2025.2273

**స్థూలాంశం:** హైదరాబాద్ లోని సరోజనీదేవి ఆడిటోరియంలో పి.డి.యస్.యు రాష్ట్ర మహాసభజరుగుతుంది. వంగపండు ప్రసాదరావు సభాధ్యక్షులు. సభ ప్రారంభమైంది. విప్లవ గీతాలు కొందరు వినిపించారు. తర్వాత గూడ అంజయ్య పాట పాడుతాడు అని వేదిక మీద పిలిచారు. అంజయ్య ఆశ్చర్యపోయాడు. తనను కాదనుకున్నాడు. స్నేహితుడు ఎల్లయ్య నువ్వే వెళ్లి, పాట పాడుమని చెప్పాడు. భయం భయంగా వేదిక మీద తను రాసిన మొదటి పాట 'ఊరిడిసి నేబోదునా అయ్యో, ఉరిపెట్టుకొని సత్తున' అనేపాట పాడారు. ఆ పాట విని సభాధ్యక్షులు మెచ్చుకున్నారు. తెలంగాణ రైతుకూలీల కన్నీటి గాధలు పాట రూపంలో కళ్లకు కట్టినట్టు వర్ణించాడు. అందరూ మెచ్చుకున్నారు. అంజయ్య పేరు మారుమోగింది. పాట రాష్ట్ర స్థాయిలో మారుమోగింది. గూడ అంజయ్య పేరు వినగానే అందరికి గురుతుకు వచ్చే పాట 'ఊరు మనదిరా ఈ వాడమనదిరా' అనే పాట. ఈ పాటతో ఆయన ఖ్యాతి దేశం నలుమూలల దాటి, ఖండాంతరాలకు వ్యాపించింది. ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడ ధిక్కార స్వరమై ఎదురు తిరిగింది. దేశంలోని 16 భాషలలో అనువదింపబడి, అందరికి ధైర్యాన్ని నింపింది. 'ఊరు మనదిరా పాట సైరన్ మోత' అని శ్రీశ్రీ, 'ఊరు మనదిరా పాట పోరుశంకమూదింది' అని గద్దర్ వంటి ప్రముఖుల ప్రశంసలందుకున్నారు.

ఈ వాక్యాలు విన్న తర్వాత గూడ అంజయ్య గురించి వేరే చెప్పాల్సిన అవసరం లేదు. మానవ జాతిపై ఇంతటి ప్రభావం చూపిన గూడ అంజయ్యను గురించి తెలుసుకోవలసిన అవసరము ప్రతి ఒక్కరిపై ఉంది. ఆయనలోని గొప్ప ధైర్య సాహసాలు మనకు ఆదర్శప్రాయమని చెప్పక తప్పదు.

**కీలకాంశాలు:** గూడ అంజయ్య - జీవితం - సాహిత్యం - వస్తు సామాగ్రి – విశ్లేషణ.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

**బాల్యం-విద్యాభ్యాసం:** గూడ అంజయ్య పూర్వపు ఆదిలాబాద్ జిల్లా నేటి మంచిర్యాల జిల్లాలోని దండెపల్లి మండలం లింగాపూర్ అనే గ్రామంలో తేది: 01.11.1954 నాడు జన్మించాడు. తల్లిదండ్రులు లస్మమ్మ, లక్ష్మయ్యలకు నాల్గవ సంతానంగా జన్మించారు. ముగ్గరు అన్నలు, ఇద్దరు తమ్ముళు ), ఒక చెల్లె. అంజయ్య తల్లిదండ్రులు వృత్తిరీత్య వ్యవసాయం చేసేవారు. సున్నం బట్టి కాల్చేవారు. మొదట వీరిది కరీంనగర్ జిల్లా సుల్తానాబాద్ దగ్గర కనుకుల అనే గ్రామం. వీరు బతుకుదెరువు కోసం లింగాపూర్ కు వలస వచ్చారు. పెద్ద కొడుకు చంద్రయ్యను యం.బి.బి.యస్ చదివించాడు. తరువాత ఇద్దరికి చదువు అబ్బలేదు.

గూడ అంజయ్య ప్రాథమిక విద్య 1 నుండి 4వ తరగతి వరకు లింగాపూర్, 5వ తరగతి కోసం హైదరాబాద్కు వచ్చాడు. అన్న మెడిసిన్ చదువుతున్నాడు. కాని అక్కడ చదువక తిరిగి వచ్చాడు. తరువాత లక్షెట్టిపేట్ జె.బి.యస్, పాఠశాలలో చేరాడు. 1969-70లో యస్.యస్.సి పూర్తిచేశాడు. ఇంటర్మీడియట్ హైదరాబాద్ చంచల్ గూడ కాలేజీలో చదివాడు. 1974లో డిప్లమో ఇన్ ఫార్మసీ హైదరాబాద్ లో పూర్తిచేశాడు.

**ఉద్యోగం:** 1978లో ఫార్మసిస్టుగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో డి.యమ్ & హెచ్ ఆఫీసులో చేరాడు. అక్కడ నుండి జైనాద్, తలమడుగు గ్రామాల్లో, 1983లో ఉట్నూరు సివిల్ హాస్పిటల్ అక్కడ నుండి ఇంద్రవెల్లి, నార్నూర్ గ్రామాలలో తన వృత్తి ధర్మాన్ని నమ్ముకుని పనిచేశాడు. పాతబస్తీ, చార్మినార్, అలియాబాద్, కింగ్ కోఠి జిల్లా హాస్పిటల్లో తన విధులు సక్రమంగా నిర్వహించినాడు. CCL కమీషన్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్, NGUS. క్లినిక్ 2004 నుండి 30.10.2013 పదవీ విరమణ పొందేవరకు పనిచేశాడు. 1997లో హైదరాబాద్కు బదిలీపై వచ్చాడు.

**వివాహం-పిల్లలు-కుటుంబం:** 1980లో హేమనలినితో పెద్దలు కుదిర్చిన వివాహం. వారి అన్యోన్య దాంపత్యానికి గుర్తుగా నలుగురు ఆడపిల్లలు పుట్టారు.

**ఉద్యమాలతో పరిచయం:** 18 సంవత్సరాల వయసు నుండి 56 సంవత్సరాల వయసు వరకు అనేక రైతుకూలీ ఉద్యమాలలో పాల్గొన్నాడు. 1969లో వచ్చిన తొలి దశ ఉద్యమం ఆయనను చాల ప్రభావితం చేసింది. మనము ఒకరి కింద బానిస బతుకు బతుకుతున్నామా? అని తెలుసుకొని అప్పుడే దేశ పరిస్థితులు అర్థం చేసుకున్నాడు. నక్సలైట్ ఉద్యమం మరియు ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నాడు. జై తెలంగాణ అని నినదించాడు. తెలంగాణ ఉద్యమం 6నెలలు నడిచింది. 1970లో హైదరాబాద్ మలక్పేట్ హాస్టల్లో

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

చదువుతున్నప్పుడు వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థి మిత్రులను కలిశాడు. ఎల్లయ్య అనే మిత్రుని ద్వార ఉద్యమాల గూర్చి తెలుసుకున్నాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు వచ్చి, అనేక విషయాలు స్వాతంత్ర్యానంతర పరిస్థితుల గూర్చి చెప్పారు.

జార్జిరెడ్డి, మహిపాల్ రెడ్డి సహవాసం వల్ల దేశంలో దోపిడి వ్యవస్థ గురించి, భూస్వామ్య వ్యవస్థ గురించి తెలుసుకున్నాడు. ఆ తర్వాత పాతబస్తీలో ప్రైవేట్ ఉపాధ్యాయనిగా కొంతకాలం పనిచేశాడు. మురికివాడల సందర్శించాడు. మద్యపాన నిషేధంపై, మంచినీటి కోసం, అధిక ధరల నియంత్రణ కోసం, ఇలా అనేక సమస్యలపై పోరాటాలు చేశాడు. అందువల్ల ఆయన ముషీరాబాద్ జైలులో రెండు సంవత్సరాలు జైలుజీతం గడపాల్సి వచ్చింది. హోటల్లో స్టోర్ కీపర్ గా పనిచేశాడు. ఒక రోజున రమిజాబిని పోలీసులు తీసుకెళ్లి పాడుచేశారు. ఆ రోజు ప్రజలపై ఫైరింగ్ జరిగింది. ప్రజలు భాగస్వాములు అయ్యారు. పోలీసులు మూడు గంటల పాటు విద్యార్థులను కొట్టారు. అంజయ్య పోలీసులపై చేయి చేసుకున్నాడు. అంజయ్య తల పగులగొట్టి మళ్లీ జైలు లోపల వేశారు. గౌతు లచ్చన్న సహాయంతో కొన్ని డిమాండ్లపై విడుదలయ్యాడు.

**సంఘం జీవితం ఉద్యమాలతో గడిపిన ఉద్యమ నేత అంజయ్య - 'సాహిత్యాభిలాషి' :** అంజయ్యకు సాహిత్యమంటే చాల ఇష్టము. బొల్లిముంత శివరామకృష్ణ రాసిన "మృత్యుంజయులు" అనే పుస్తకం పూర్తిగా చదివాడు. సిటీ సెంట్రల్ లైబ్రరికి వెళ్లి, అనేక నవలలు పత్రికలు అంధ్రభూమి గోరాశాస్త్రి సంపాదకీయాలు ఆసక్తిగా చదివాడు. గోర్కి రాసిన 'అమ్మ' నవల చదివిన తరువాత ఈ వ్యవస్థపై అంజయ్యకు ద్వేషం పెరిగింది. ఆర్థికంగా ఇంత వ్యత్యాసం ఎందుకు పెరిగిందని ఆలోచించాడు. ముభావంగా ఉండే అంజయ్యలో డైనమైట్లు దాగి ఉన్నాయి. అవి పాటల రూపంలో దోపిడి దర్గాలను బద్దలు కట్టగలిగినవి. గుంపులు గుంపులుగా తిరుగబడే జనం పాటల ఈటెలను పీడితుల కోటలపైకి గురిపెట్టాడు. 'అసలేటి వానల్లో ముసలెద్ల గట్టుకొని' అనే ఒక్క పాట చాలు తెలంగాణలో రైతుల బతుకులు కళ్లారా చూడవచ్చు.

'ఊరుమనదిరా ఈ వాడ మనదిరా' అనే ఒక్క పాట చాలు భూస్వాముల గుండెల్లో రైళ్లు పరుగెత్తించడానికి. శ్రామిక జన జీవన బాధల గాధలే అతని పాటకు పల్లవిని, చరణాలను కూర్చాయి. జానపద

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

బాణీలో కూర్చిన పాటలు గద్దర్ లాంటి ప్రజా గాయకుల గొంతుల్లో ప్రాణం పోసుకొని, ప్రజల గుండెలనుతాకాయి. ఉద్రూతలూగించి ఉత్తేజపరిచాయి. కర్తవ్యాన్ని బోధించి, కదిలించాయి.

**పాటలు:** 1970లో మొదట 'ఊరిడిసినేదునా అయ్యో ఉరిపేసుకొనిసత్తునా' అనే పాట రాశాడు. హైదరాబాద్ నుండి సెలవులని ఇంటికి వస్తూ, మేదరిపేట బస్ స్టాప్లో బస్ దిగి, కొంతదూరం నడిచిపోవాలి. అది ఎండాకాలం ఒక్కడే పోతుండు. ముంగట ఒక ముసలాయన నడుస్తున్నాడు. ముచ్చట పెట్టుకుంటుపోతే నడిసినట్టు తెలువదంటారు. ఏం తాతా ఎండల పోతున్నవు అన్నాడు. ఆ పెద్దమనిషి కోపంగ చూసిండు. ఎందుకైతేంది సెప్పుతే ఆర్చేటోనివా తీర్చేటోనివా అన్నాడు. ఈయన భయపడ్డడు. మల్ల ఆ పెద్ద మనిషే మాట కలిపాడు. ఏం జెప్పుమంటవు బిడ్డ! ఎప్పుడో ఆరేండ్ల కింద దొర దగ్గర ఆరునూర్లు అప్పు దెచ్చి బిడ్డ పెండ్లి జేసిన. అయితే అప్పటి నుండి ఇప్పటి దాక దొరకు పనిచేస్తున్న. అయితే దొర లెక్క జూసి ఇంకా ఆరునూర్ల బాకీ ఉన్నవన్నడు. గదేంది దొర గిన్నేండ్లు పనిచేసిన నా అప్పు తీరలేదా అని అడుగుతే తన్న తన్న అచ్చిండు అని ఏడుసుకుంటూ కథంత జెప్పిండు.

'ఊరిడిసి బోవదునా ఉరిపేసుకొని సత్తున' తెలుస్తలేదు అని ఏడ్చాడు. అంజయ్యకు చాలా బాధ వేసింది. ఆ ముసలి రైతు మాటలే తన పాటకు పల్లవి, చరణాలయినాయి. 'ఊరిడిసి నేబోదునా అయ్యో ఉరిపెట్టుకొనిసత్తునా' అనే పాట రాశాడు. తరువాత ఆయన రాసిన పాటల్లోకెల్ల అత్యంత ప్రజాదరణ పొందిన పాట 'ఊరుమనదిరా! ఈ వాడ మనది రా'. 1972లో ఈ పాట రాశాడు. నల్గొండ జిల్లాలో పలిమెల గ్రామంలో జరిగిన జిల్లా రైతుకూలీల సంఘం రాష్ట్ర మహాసభలో మొదట పాడి వినిపించారు. అప్పటికే పుచ్చలపల్లి సుందరయ్య రాసిన పుస్తకాలు చదివి బాగ ప్రేరేపితుడయ్యాడు. ఆనాటి తెలంగాణ రైతుకూలీలు భూమికోసం, భుక్తికోసం, భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా సాగుతున్న పోరాటం ఆయనను ఉత్తేజపరిచింది. తెలంగాణ రైతుల గుండెల్లో రగులుతున్న భావాలను ప్రోగుచేసి వారి జీవితాలను చిత్రిస్తూ పాట రాయాలనే కోరిక కలిగి ఈ పాట రాశాడు. ఆయనకు కలిసిన వివిధ వృత్తుల వారు వివరించిన వారి జీవితంలోని వ్యధలు, అక్కడ చూసిన దృశ్యాలు భావోద్వేగాన్ని కలిగించి చరణాలు కూర్చాడు.

**రచనలు:**

1. ఉద్యమ పాటలు

2. ఊరుమనదిరా పాటలు

4. దళిత కథలు (కథాసంపుటి)

3. పొలిమేర నవల

5. సినిమాపాటలు

6. తెలంగాణ పాటలు.

**బహుళ జనాదరణ పొందిన పాటలు:**

1. జర భద్రం కొడుకో నా కొడుకో కొమురన్న.

2. ఊరుమనదిరా ఈ వాడ మనదిరా!.

3. అయ్యోనివా నువ్వు అవ్వోనివా.

4. రాజిగ ఒరి రాజిగ.

5. అసలేటి వానల్లో ముసలెడ్ల గట్టుకొని.

6. ఇగ ఎగబడుదాముర్రో ఎములడరాజన్న.

7. గజ్జెలు గజ్జెలు రెండు గజ్జెలో రాజన్న.

8. తెలంగాణ గట్టుమీద సందమమయ్యో.

**పొలిమేర నవల:** నమ్మిన సిద్ధాంతం కోసం అంకితమైన ఎందరో శ్రమజీవుల త్యాగాల బలిదానాలు, ఎందరో అమరవీరుల అమరత్వమే 'పొలిమేర' నవల రూపుదిద్దుకుంది. తాజమహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలెందరో మనకు ఆ చరిత్ర తెలియనివ్వలేదు. విప్లవ నిర్మాణం కోసం అనేక వందల మంది శ్రమించారు.

ఆ చరిత్రనంత భద్రపరచవలసిన అవసరమున్నది. రామాయణంలో ఉడుత చేసిన సహాయాన్ని కూడ గుర్తించారు. 'విప్లవ ఉద్యమాల్లో ఎందరోవీరుల త్యాగాల చరిత్ర మనం విస్మరిస్తున్నాం' అనే ఆవేదన వ్యక్తం చేశాడు ఈ నవలలో. కథ రచనలోను నవల నిర్మాణ శిల్పంలో రాటుదేలిన రచయిత మాత్రమే రచించగల సంవిధానంతో గూడ అంజయ్య రాసిన నవల నేటి తరానికి స్ఫూర్తిదాయకం. ఒక ఉత్తమ నవలను తెలుగు జాతికి అందించిన ఘనత గూడ అంజయ్యది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

**దళిత కథలు:** గూడ అంజయ్య పాటలతో పాటు కథలు కూడ రాశాడు. మంచి కథకుడిగా తనను తాను నిరూపించుకున్నాడు. ఈ 'దళిత కథలు' సంకలనంలో ఐదు కథలు రాశాడు.

అందులో 1. ఇనాం సెలక, 2. బీరుపూరి, 3. గౌరడు, 4. అమ్మక్క, 5. జప్తి కథలు ఉన్నాయి. ఇవి తెలంగాణ మాండలికంలో రాశాడు.

**భీరుపూరి కథ:** ఒక విచిత్ర మానసిక స్థితికి సమాజం ఎలా కారణమో చక్కగ చిత్రించాడు. ఊరు దొర చేసే అన్యాయాలకు అంతులేదని చూపే కథ. జ్వరం వచ్చి ఇంటిలో పడుకున్న మనిషిని పిలిపించి కొట్టి చంపిన దృశ్యం భయానకమైనది. అలాంటి సంఘటనలను ఎన్నింటినో చూసిన భీరుపూరి కష్టపడి పని ఎందుకు చేయాలో అర్థం కాని దశకు చేరుకుంటాడు. దొంగగా రూపాంతరం చెందుతాడు.

**అమ్మక్క కథ:** తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో జరిగిన సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించాడు. పనులు లేక అరబ్ దేశాలకు వలసవెళ్తున్న తీరు ప్రజల ఉద్యమాలను అణచివేయడానికి గ్రామాల్లో పోలీసులు తిష్ట వేసి సృష్టించిన సమస్యలు సామాజిక పరిణామాలను చక్కగ చిత్రించింది. స్త్రీలు పల్లెల్లో ప్రత్యేకంగా ఎదుర్కొంటున్న సమస్యలు ఎలా ఉంటాయో వివరించినాడు. సున్నితమైన సమస్యలను పరిష్కరించుకోలేక ఎందరో ఆత్మహత్యలు చేసుకున్నారు. అత్యాచారాలకు గురయ్యారు. పోలీసులు గ్రామాలలో ప్రజల భయాన్ని మరింత పెంచి ఎలా లైంగిక దోపిడికి పాల్పడ్డారో ఈ కథ తెల్పుతుంది.

**జప్తి:** ఈ కథలో మరొక జీవితం సాక్షాత్కరించింది. 'సచ్చిన శవం ఆగదట- సర్కార్ బాకీ ఆగదట' అనే సామెత తెలంగాణ పల్లెల్లో ప్రాచుర్యం పొందింది.

సర్కారు బాకీ పేరిట పట్వారీలు, తాహసిల్దార్లు, దొరలు ఎంత క్రూరంగా దుర్మార్గంగా ప్రవర్తించారో ఈ సామెత తెల్పుతుంది. లస్మయ్యకు ఉన్న పొలాన్నీ మూడేళ్ల తాసీలు కింద పట్వారీ కల్లంలోని గింజలన్ని జప్తి చేసిండు. ఈ కథలోని పాత్రలన్నీ సజీవ పాత్రలే. ఇవి ఒక తెలంగాణే కాదు మొత్తం భారతదేశంలోని దళిత బతుకులని చెప్పవచ్చు.

**ఇనాం సెలక:** ఇనాంగా సెలకలు ఇత్తమనీ ఆశచూపి మాల మాదిగలను ఏవిధంగా మత మార్పిడికి గురిచేశారో ముస్లింల తీరును ఈ కథ తెలియచేస్తుంది.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

**సినిమా పాటలు:** రంగులకల చిత్రంలో 'భద్రం కొడుకో నా కొడుకో కొమురన్న జర పయిలం కొడుకో' అనే పాటతో సినిమాలలో ప్రారంభించాడు. పట్నంలో రిక్షా తొక్కె కొమురయ్యకు తన తల్లి చెప్పిన జాగ్రత్తలు వినీ చలించి ఈ పాట రాశాడు. ఇలా మొత్తం 18, సినిమాలకు పాటలు రాసి, పాటకు గొప్ప సాహిత్య గౌరవాన్ని తీసుకువచ్చాడు. దండోర, చీకటిసూర్యుడు, చీరాలదండు, మొదలైన సినిమాలతోపాటు, వేషాలు కూడ వేశాడు.

**తెలంగాణ పాటలు:** 'అయ్యోనివా నువ్వు అవ్వోనివా ! తెలంగాణోనికి తోటి పాలోనివా !' అనే పాట తెలంగాణలో తెలియనివారు లేరు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తన పాటలు పాడనివారు, విననివారుండరు. ఎక్కడ "ధూంధాం" సభ జరిగిన అక్కడ అంజయ్య పాటలు, మాటలు తప్పక వినిపించేవి. చెవులలో మారుమోగేవి. 'రాజిగ ఒరి రాజిగ అనే పాట. 'గజ్జెలు గజ్జెలు రెండు గజ్జెలో రాజన్న' మొదలైన పాటల ద్వార తెలంగాణ సాధనలో ప్రముఖ పాత్ర పోషించాడు.

ఇలా 40 సంవత్సరాలు సాహిత్యసేవ చేశాడు. కవిగా, రచయితగా ఎన్నో రకాల పాటలు రాసి, పాడి, తెలుగు నేల నలుమూలల గొప్ప ఖ్యాతి పండించాడు. పల్లెటూర్లో పుట్టి పెరిగినాడు కనుక అక్కడి పరిస్థితులే ఆయన పాటలకు ప్రాణమయినాయి. అనేక సమస్యల మీద పాటలు రాశాడు. తెలంగాణ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కవి గూడ అంజయ్య. ఈయన 21 జూన్ 2016న ఈ లోకాన్ని వదిలి వెళ్లిపోయాడు.

**అవార్డులు:**

1. 1988లో రజనీ తెలుగు సాహితీ సమితి నుంచి అవార్డు
2. 1988 సాహిత్య రత్న బిరుదు
3. 2000 గండపెండేర బిరుదు
4. 2004 నవ్యసాహిత్య పరిషత్ నుంచి డాక్టర్ మలయశ్రీ సాహితీ ఆవార్డు
5. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు 2015 అవార్డు. హైదరాబాద్ తెలంగాణ ప్రభుత్వం, 2015 జూన్ 2.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

**సూచన గ్రంథాలు**

*బయోడేటా, ఇంటర్వ్యూలు, ఉత్తరాలు*. p. 42.

*బయోడేటా, ఇంటర్వ్యూలు, ఉత్తరాలు*. పుట. 52, V.V., Hyderabad, 29 Dec. 1995.

*గూడ అంజయ్య పాటలు – పరిశీలన పరిశోధన గ్రంథం*. p. 18.

*గూడ అంజయ్య పాటలు పరిశీలన*. p. 21.

*బయోడేటా, ఇంటర్వ్యూలు, ఉత్తరాలు*. *బాల గంగాధర్ ఉదయం* దినపత్రిక, 8 Feb. 1992.

*గూడ అంజయ్య పాటలు పరిశీలన*. సిద్ధాంత గ్రంథం, p. 23.

రాములు, బి.యస్. *దళిత కథలు*.

అంజయ్య, గూడ. *దళిత కథలు: నాదోమాట*.

*ఊరు మనదిరా!*.

*పొలిమేర నవల*.

*గూడ అంజయ్య సినిమా పాటలు*.

*గూడ అంజయ్య తెలంగాణ పాటలు*.